www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 3 జులై 2023
5
అన్నమయ్య



నేడు యథావిధిగా స్పందన

రాయచోటి : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి 'జగనన్నకు చెబుదాం – స్పందన' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

జిల్లాలో 82,500 హెక్టార్లలో పంటల సాగు అంచనా

వరి సాధారణ విస్తీర్ణం 9,748 హెక్టార్లు

వేరుశనగ సాధారణ విస్తీర్ణం 47,885 హెక్టార్లు

51,750 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీ



ప్రజాశక్తి - రాయచోటి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు ముందే అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. రైతులు వేసవి దుక్కులు చేయడంలో బిజీ అయ్యారు. ఖరీఫ్ పంటల సాగుకు భూమిని సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఖరీఫ్ సాగు ప్రణాళికలను సిద్ధం చేశారు. రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలు ఇప్పటికే పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు సైతం కావలసినంత నిల్వ ఉంచారు. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం ఇది జిల్లాలో ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 82,589 హెక్టార్లు. వరి పంట సాధారణ విస్తీర్ణం 9,748 హెక్టార్లు. వేరుశనగ సాధారణ విస్తీర్ణం 47,885 హెక్టార్లు. ఖరీఫ్ సీజనులో నాణ్యమైన, ధ్రువీకరించిన వేరుశనగ విత్తనాలను రైతుభరోసా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసింది. కె6, నారాయణి రకాల విత్తనాలను 40 శాతం సబ్సిడీ పోను కిలో రూ.51.48కి వ్యవసాయ అధికారులు రైతులకు అందజేశారు. ఖరీఫ్‌లో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 47,885 హెకార్టర్లు. వేరుశనగ కనీస మద్దతు ధర రూ.5,550 కాగా గతేడాది రూ.6,500 వరకు పలికింది. ఈ ఏడాది రూ.6,800 నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. మార్కెట్‌లో ఎంఎస్‌పికి మించి ధర లభిస్తుండడంతో ఈసారి కూడా లక్ష్యానికి మించే సాగయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలతో పాటు వేరుశనగ సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశనగ విత్తనాలు 52,085 క్వింటాళ్లు అవసరంగా వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఆ మేరకు జిల్లాకు విత్తన కేటాయింపు జరిగింది. ఇందులో కే–6 రకం 37,512 క్వింటాళ్లు, నారాయణి రకం 14,573 క్వితాళ్లు, కేటాయించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 39,956 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరంగా గుర్తించారు. యూరియా 2,795 మెట్రిక్ టన్నులు, డిఎపి 152, పొటాష్ 151, కాంప్లెక్సు ఎరువులు 236 మెట్రిక్ టన్నులు ఆర్‌బికెలకు చేరాయి.

జాతీయ ఆహార భద్రత పథకం

జాతీయ ఆహార భద్రత పథకం కింద 750 కిట్లు వేరుశనగ, 9,000 కిట్లు కంది, 800 కిట్లు రాగి, 150 కిట్లు కొర్ర చిరు సంచులను పంపిణీ చేశారు. గ్రామ విత్తన పథకం కార్యక్రమాన్ని సుండుపల్లి మండలం చిన్న గొల్లపల్లి గ్రామంలో సజ్జ పంట పైన చేస్తారు. కార్యక్రమంలో భాగంగా ఏబీవీ 04 రకం సజ్జ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందించడం జరిగింది.

గతంలో ఇబ్బందులు పడేవారం

రైతు భరోసా కేంద్రంలో మూడు బస్తాలు వేరుశనగ విత్తన కాయలు తీసుకున్నాను. నాకున్న రెండెకరాల పొలంలో సాగు చేసేందుకు ఆ విత్తనాలను సబ్సిడీతో తీసుకున్నాను. గతంలో విత్తన కాయల కోసం ఇబ్బందులు పడే వాళ్ళం. పనులు మానుకొని క్యూలో నిల బడి విత్తన కాయలు తెచ్చుకునే వాళ్ళం. ఇప్పుడు మా సమీ పంలో ఉన్న ఆర్‌బికెలలోవిత్తన కాయలు తెచ్చుకుంటున్నాం.

-దండు నారాయణరెడ్డి రైతు,సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.

వ్యవసాయం పండుగ అవుతోంది

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ చేస్తోంది. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే వైఎస్‌ఆర్ రైతుభరోసా కింద పెట్టుబడి సాయం విడుదల చేసింది. వైఎస్‌ఆర్ రైతుభరోసా కేంద్రాల ఆలోచన వినూత్నంగా ఉంది. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన వీటిద్వారా రైతులకు నాణ్యమైన సేవలందిస్తున్న తీరు అద్భుతం. ఆర్‌బికెల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు గ్రామస్థాయిలోనే అందించే ఏర్పాటు చేసింది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించేందుకు నియోజకవర్గం స్థాయిలోనే వైఎస్‌ఆర్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ఏర్పాటు అయ్యాయి. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించే ఏర్పాటు చేయడం శుభపరిణామం.

-గడికోట శ్రీకాంత్‌రెడ్డి,ఎమ్మెల్యే

విత్తనాల పంపిణీ పూర్తి

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సన్నద్ధమవుతున్నాం. వేరుశనగ విత్తనాల పంపిణీ వంద శాతం పూర్తయింది. కావాలసినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే ఎరువులు సరఫరా ప్రారంభమైంది. నెలఖారుఖకు రైతు భరోసా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఎరువులు నిల్వ చేస్తాం. అనంతరం రైతులకు పంపిణీ చేస్తాం. జిల్లా వ్యాప్తంగా రైతులు వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలతో పాటు వేరుశనగ సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు.

-జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్రనాయక్.

ఎరువులు ఆర్‌బికెలో అందుబాటులో ఉంచుతున్నాం

రైతులకు ఆర్‌బికె స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందిస్తున్నాం. రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచుతున్నాం. సీజన్‌కు ముందుగానే ధ్రువీకరించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అందుబాటులో ఉంచుతున్నాం. కియోస్క్‌లో బుక్ చేసుకున్న గంటల్లోనే వాటిని డోర్ డెలివరీ చేస్తున్నాం. ఆర్‌బికెలలో పంట కొనుగోలు కేంద్రాలుగా తీర్చిదిద్దాం. ఇప్పటికే వ్యవసాయ శాఖ ద్వారా అన్నమయ్య జిల్లాలో వంద శాతం వేరుశెనగ విత్తన కాయల పంపిణీ పూర్తి చేశాం.

-కలెక్టర్ గిరీష పిఎస్.అన్నమయ్య జిల్లా .

దళితుల భూములను కబ్జా చేస్తే

జైలుకు పంపుతాం

ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దళితుల భూములను కబ్జా చేస్తే జైలుకు పంపుతామని ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బి.కె. పల్లి గ్రామంలో సర్వే నంబర్ 522/1 భూమిని ఆయన పరిశీలించారు. ఆయన రాకతో డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, సిఐ అక్కడికి చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, దళిత సంఘాల నాయకులు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌సి కమిషన్ చైర్మన్ రెవెన్యూ, పోలీసు అధికారులతో భూ సమస్యపై చర్చించారు. రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. .రికార్డులు టాంపరింగ్ జరిగినట్లు నిర్ధారణ కావడంతో సంబందిత అధికారులపైనా, కబ్జాకు పాల్పడిన వ్యక్తులపైనా ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంల చైర్మన్ మాట్లాడుతూ సర్వేనంబర్ 522/1, 522/2లలో బాధితులకు చెందిన 9ఎకరాల భూమి ఉందని, 1905లో వారికి బ్రిటిష్ ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. భూముల విలువ పెరగడంతో ఓ వ్యక్తి బాధితుల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తమదృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబం విజ్ఞప్తి మేరకు విచారణకు వచ్చానని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే దళితుల భూములు కబ్జాకు గురైనట్లు తెలుస్తోందని చెప్పారు. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో దురాక్రమణకు గురైన దళితుల భూములన్నీ తిరిగి దళితులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దురాక్రమణకు పాల్పడ్డవారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనంతరం భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకులు శివప్రసాద్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణరాజు సమావేశంలో ప్రశాంగించారు. కార్యక్రమంలో విసికె రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రభు పాల్గొన్నారు.

బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల గుర్తింపు రద్దు

తాత్కాలిక నిలుపుదల

- తల్లిదండ్రుల విజ్ఞప్తి, విద్యార్థుల భవిష్యత్ కోసమే నిర్ణయం

- సోహిత్ పోస్టుమార్టం నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు

- పాఠశాల సందర్శనలో నిజనిర్ధారణ కమిటీ బృందం వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న నిజనిర్ధారణ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి -ఖాజీపేట

మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సోహిత్(11) శనివారం అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతి ఘటనకు సంబంధించి నిజా నిజాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐదుగురు ఉన్నత అధికారులతో కూడిన నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈనేపథ్యంలో కమిటీ బృందం ఆదివారం పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహెత్ మృతి ఘటనకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము విచారించేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, వసతిగృహ వార్డెన్, విద్యార్థుల తల్లిద ండ్రులను నుంచి వివరాలు తెలుసుకొని ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించినట్లు చెప్పారు. విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికుల ఆందోళన, పాఠశాల యాజమాన్యం స్పందిం చకపోవడం వంటి కారణాలతో పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ డిఇఒ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ప్రస్తుతం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు, విద్యార్థుల భవిష్యత్ ఆకాక్షించి పాఠశాల గుర్తింపును తాత్కాలికంగా నిలుపుదల చేశామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నిజనిర్ధారణ కమిటీ నివేదిక, విద్యార్థి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలుంటాయని తెలిపారు. తల్లిదండ్రులను ఫోన్‌ద్వారా సంప్రదించి వారి అభిప్రాయాలను తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. విదా ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలను కొనసాగించాలని తల్లి దండ్రుల సమావేశంలో చాలామంది కోరారని చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి చర్యలు చేపడుతామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ పట్ల ఎలాంటి సందేహం పెట్టు కోవద్దని పేర్కొన్నారు. నిజనిర్ధారణ కమిటీలో డిప్యూటీ డిఇఒ రాజగోపల్‌రెడ్డి, ఏడీ దేవరాజు, మండల విద్యాశాఖాధికారులు నాగస్వర్ణలత, సత్య నాగరాజు ఉన్నారు.

కామన్ సీనియార్టీతోనే ఎంఇఒ పోస్టుల భర్తీ : ఫ్యాప్టో



కడప ఆర్‌జెడికి వినతి పత్రం అందజేస్తున్న ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎంఇఒ–1 పోస్టుల పేరుతో భర్తీ చేస్తున్న ఎంఇఒ పోస్టులను ఏకీకృత సీనియారిటీ అయిన ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికనే భర్తీ చేయాలని ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఆర్‌జెడికి ఎం.వెం కటకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ కామన్ సీని యారిటీ ప్రకారం ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యా యులకు ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా కేవలం ప్రభుత్వ ఉపాధ్యా యులకు మాత్రమే కట్టబెట్టేలా ఉత్తర్వులు జారీ చేయడం తగదన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా, గతంలో తీసుకున్న నిర్ణయాలకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని విమర్శించారు. జి.వో 154 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1154 ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను రద్దుచేసి వాటి స్థానంలో ఎంఇఒ–1 గా 13 పోస్టులను, ఎంఇఒ–2 గా 679 పోస్టులను సృష్టించారని చెప్పారు. ఏ మండలాలకు కేటాయించారో స్పష్టత లేదని వాపోయారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను ఎంఈఓ–1 పేరుతో భర్తీ చేయడం సరికాదన్నారు. మండలాలలో ఖాళీగా ఉన్న ఎంఇఒ పోస్టులను ఎంఈఓ–1 గా పేరు మార్చాలంటే ఇంతకుముందు ఇచ్చిన జీవోలు 72, 73, 74 ప్రకారం సాధ్యం కాదన్నారు. జీవో 73 కేటగిరి–1 క్లాస్–4 ప్రకారం ఉమ్మడి యాజమాన్యంలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతలు ద్వారా కానీ, ఉమ్మడి యాజమాన్యంలోని(ప్రభుత్వ జిల్లా పరిషత్) గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయుల బదిలీల ద్వారా కానీ భర్తీ చేయకుండా కేవలం ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రధానోపాధ్యాయుల ద్వారా మాత్రమే భర్తీ చేయడం వల్ల జడ్‌పి ఉపాధ్యాయులకు తీరని నష్టం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిటీఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ టి యు అధ్యక్షులు రమణారెడ్డి, బాల గంగిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, గురుమోహన్, ఎపిటిఎఫ్ 1938 నాయకులు అబ్దుల్లా, ఏపీపీఎఫ్ 257 నాయకులు ఖాదర్‌బాష, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి కొండయ్య పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి



ప్రజాశక్తి నందలూరు

శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ సౌమ్యనాథ స్వామి మహావిష్ణువు అలం కారంలో శేషవాహనంపై మాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి శ్రీ సౌమ్యనాథ స్వామి గరుడ వాహనంపై శ్రీనివా సునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో గరుడవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీ సౌమ్యనాధుడు ఆలయ ప్రాకారంలో ప్రదక్షణగా వెళ్లి అనంతరం దిగవీధి, పేటగడ్డ ,బస్టాండ్ మీదుగా అరవపల్లి వరకు సాగింది. అరవపల్లిలో శ్రీ ముత్తు మారెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విడిధిలో ఉదయదారులు కుర్ర మణి యాదవ్, ప్రభావతి దంపతులను మంగళవాయిద్యాలతో ఆహ్వానించి పూజలు జరిపించారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అరవపల్లి లోని రైల్వే కాలనీ మీదుగా బ్రాహ్మణ వీధికి చేరుకున్నారు. బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రత్యేకమైన గరుడసేవ తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, ఆలయ మాజీ అధ్యక్షులు అరిగెల సౌమిత్రి, పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం శ్రీ సౌమ్యనాథ స్వామి ఉదయం సూర్యప్రభ, రాత్రికి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇఒ నటేషన్ తెలిపారు.

పాఠ్యాంశాల తొలగింపు దారుణం : జెవివి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 72 సైన్సు అవార్డులను రద్దు చేయడం, సైన్సు చరిత్ర పాఠ్యాంశాలను తొలగించడం దారుణమని జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పీఠిక ముద్రణలో సెక్యులర్ ,సోషలిస్ట్ పదాల తొలగింపు,సైన్స్ అవార్డుల రద్దు, పాఠ్యాంశాల తొలగింపు' అనే అంశంపై జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.డి. దేవదత్తం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అనేక ఏకపక్ష నిర్ణయాలను చేస్తూ ఉందని విమర్శించారు. అశాస్త్రీయ అంశాలను జొపిస్తూ శాస్త్రీయ అంశా లను తొలగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 'ఆవర్తన పట్టికను', 'డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని' తొలగి ంచారని పేర్కొన్నారు. ఔత్సాహిక యువ శాస్త్రవేత్తలకు, సైన్స్ అధ్యాపక, ఉపాధ్యాయులకు ప్రోత్సాహకంగా అందజేసే 72 అవార్డులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ మనది మిశ్రమ సంస్కృతి అన్నారు. అనేక కులాలు, మతాలు, భాషలు కలిగినటువంటి దేశంలో ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలసి జీవించుటకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాగ్యతంతో కూడినటువంటి ఒక మంచి రాజ్యాంగాన్ని మన పెద్దలు అందించారని తెలిపారు. ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారంగా అశాస్త్రీయ భావజాలాన్ని పాఠ్యాంశాలలో పొందుపరుస్తూ ప్రజలను మూఢాచారులుగా, తాము చెప్పినట్లు పడి ఉండే విధంగా తయారు చేస్తున్నదని విమర్శించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగం, మౌలిక సూత్రాలను తుడిచి వేస్తున్నారని విమర్శించారు. ఇది భావవాదానికి, భౌతిక వాదానికి మధ్య జరుగుతున్న పెద్ద పోరాటమని చెప్పారు. అనం తరం యుటిఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, ప్రముఖ లాయర్ గురవయ్య మాట్లాడారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కె. సరస్వతి, ఉపాధ్యాయురాలు కృపావేని, డివై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, కామేశ్వరమ్మ పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న దాతలు

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవ ర్చుకోవాలని వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపక సభ్యులు, రిటైర్డ్ ప్రధానోధ్యా యుడు జీవీ ప్రసాద్ అన్నారు. ఆదివారం మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయతీ గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో 2000లో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు దాతల సహకారంతో విద్యాసామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్టీలు ప్లేట్లు, గ్లాసులు దాతలు లీలమాధురి, రాజేష్ లు అందించారన్నారు. కార్యక్రమంలో మజ్జిగ గోపాల్ యాదవ్, సర్పంచ్ సాలమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, రమణప్ప, యాదవ సంఘ నాయకులు కేశవయాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

లక్ష సంతకాల సేకరణ ద్వారా వాల్మీకి బోయలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించడానికి లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి వాల్మీకి బోయలు పాల్గొని విజయవంతం చేయాలని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం నక్కలదిన్నె షటిల్ కోర్టులో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వాల్మీకి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ కోసం చేపట్టవలసిన కార్యచరణపై సమావేశానికి విచ్చేసిన వాల్మీకులు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వాల్మీకులు స్థితిగతులు తెలిసే విధంగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధర్‌రావు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కొంత కాలం నుంచి గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతూ పోలీసుల కళ్లు కప్పి తిరుగుతున్న ఇద్దరు అంతర్ జిల్లాల గంజాయి నేరస్థులను అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్‌పి గంగాధర్‌రావు నేరస్థుల వివరాలను వెల్లడించారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న నెల్లూరు జిల్లా రాపూరుకు చెందిన మేక రమణమ్మ, రైల్వే కోడూరుకు చెందిన చింతగుంట నరసమ్మను రాజంపేట డిఎస్‌పి చైతన్య ఆధ్వర్యంలో మన్నూరు సిఐ పుల్లయ్య, రైల్వే కోడూరు ఎస్ఐ మోహన్ కుమార్ అరెస్ట్ చేసి ఎస్‌పి ముందు హాజరు పెట్టారు. ఈమేరకు గంజాయి కేసులో అరెస్టయిన పాత నేరస్థులను కోర్టులో హాజరు పెడు తున్నట్లు ఎస్‌పి వెల్లడించారు.



రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రంలోని మొహమ్మదియా మస్జిద్‌లో సంఘసేవకులు డాక్టర్ సయ్యద్‌అహ్మద్, అహమ్మదియా ఫౌండేషన్ భాగస్వామ్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 54 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడా విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన కార్యక్రమం చాలా పుణ్యకార్యం అని ప్రాణదానమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గ వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అహమ్మదియా ఫౌండేషన్ చైర్మన్ రహీంబాష గారు, కో-ఆప్షన్ మెంబర్ కలీంబాషా, మండల యువనాయకుడు రాయవరం రఫీ, ఇమామ్ ముజీబురెహ్మాన్, టీచర్ హరి, షఫీఉల్లా, బండి ఈశ్వర్, మన్సూర్, సల్మాన్, మజహార్, ఆలీ, ఖుషి, అర్షద్, నయీమ్, షోయబ్, ఇంతియాజ్, వాజీద్,సేకే, హరి, నబీల్, నాగార్జున, అంజి, అషు, ఖాద్రు, సమీర్, మస్తాన్, షారిక్, అన్సర్, అల్లాబక్ష్, రామకృష్ణ, దీపా బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రవీంద్ర నాయక్, నరేష్, చంద్రహాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

స్కాలర్‌షిప్‌కు 'మిట్స్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కురబలకోట

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసిఎ చదువుతున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఎంసిఎ మొదటి సంవత్సరం చదువుతున్న జయశ్రీ, శోభరాణి లకు జాతీయ స్థాయి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు వచ్చి నట్లు తెలిపారు. జయశ్రీకి రూ.59,100లు, శోభరాణికి రూ.57,100 అందించినట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎ.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, డాక్టర్ నవీన్ కుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సమీనా, మౌలాలిలు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ ఖలీమ్

ఉర్దూ భాషాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-గుర్రంకొండ

ఉర్దూ భాష అభివృద్ధి లక్ష్యం కావాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ ఖలీమ్ అన్నారు. జిల్లా వక్ఫ్ కమిటీ చైర్మన్ కరీముల్లా సాహెబ్‌తో కలిసి ఆదివారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ అకాడమీ 36 కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను, మరో 36 గ్రంథాలయాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ సాహిత్యం, భాషాభివృద్ధికి ఉర్దూ అకాడమీ సేవలందిస్తోందని, ఇటీవల రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఒయు చేసుకొని వృత్తి నైపుణ్యాలలో ఉర్దూ అకాడమీ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు, సిబ్బంది శిక్షణ పూర్తయిన తర్వాత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులు, యువతకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణ నిచ్చి సర్టిఫికెట్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఉర్దూ భాషను రెండో అధికార భాషగా అమలు చేస్తోందని, సిఎం జగన్మోహన్‌రెడ్డి ఉర్దూ భాషాభివృద్ధికి, మైనార్టీ సామాజిక అభివృద్ధికి ఎంతో చేయూతనిస్తున్నారని అన్నారు. అకాడమి సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది కుసుమకుమారి, చంద్రశేఖర్‌నాయుడు, షౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు.



కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న విభిన్నప్రతిభావంతుల సమైక్య సంఘ సభ్యులు

మాల కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రములోని ఎస్‌బివిడి సభా ఉన్నత పాఠశాలలో ఆదివారం పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘము ఆధ్వర్యములో ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులును కలిసి సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పుల్లంపేట వాసికి రాష్ట్రస్థాయిలో డైరెక్టర్‌గా పదోన్నతి పొందడం అభినందనీయమని అన్నారు. మీపరిధిలోకి వచ్చిన విషయాలను వెంటనే పరిష్కరించి మండలానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వాహిద్, కోశాధికారి నరసింహులు, సంఘ వాలంటీర్ నాగార్జున, ఆనంద్, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, పంచాయితీ సెక్రెటరీ పెంచలయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

నేడు పల్లవోలులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

చాపాడు : మండలంలోని పల్లవోలు గ్రామంలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

రారెత్తిస్తున్న టమోటా ధర

కిలో రూ.120 - మరో 45రోజులు ఇంతే..!



ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఏ కూరగాయలు లేకున్నా.. కనీసం టమోటా ఉంటే చాలు ఏదోకటి వండుకుని కడుపునింపుకోవచ్చు అనేది సామాన్య, మధ్య తరగతి ప్రజల అభిప్రాయం. ప్రస్తుతం అది పూర్తిగా విరుద్ధం. టమోటా ధర సామాన్య, మధ్య తరగతి వారికి అందే పరిస్థితిలో లేదు. కూరగాయల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. మార్కెట్ వెళ్లి ఏ కూరగాయ కొనాలన్నా గుండె గుభేలుమంటోంది. ఏమి కొనలేక అల్లాడి పోతున్నారు సామాన్య జనం. ఒక్కోసారి కిలో రూ.1అన్నా కొనేవారులేక పొలం, రోడ్లపై పారేశారు. ఇప్పుడు టమోటా బంగారం అయింది. కిలో రూ.120 ధర పలుకుతోంది. ఈ ధర మరో 45 రోజులపాటు ఇలానే కొన సాగుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి టమోటాకు ధర లేక రైతులు దాని సాగుపై ఆసక్తి చూపలేదు. అంతెందుకు గత నెలలో టమోటాకు గిట్టుబాటు ధర లేదని రైతులు పొలాల్లోనే దిగుబడిని వదిలేశారు. ఈ నేపథ్యంలో విస్తీర్ణం బాగా తగ్గిపోవడంతో టమోటాకు డిమాండు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

సంపాదనంతా కూరగాయకే..

స్థానిక దుకాణాల్లో కిలో టమోటా రూ.120తో కొన్నాను. వంటలో టమోటా తప్పనిసరి కావడంతో కొనుగోలు చేయక తప్పలేదు. మా కుటుంబానికి రెండు రోజులకు మించి రావు. ఈ లెక్కన నెలకు టమోటాలకే రూ.2 వేలు వెచ్చించాల్సి వస్తుంది. గతంలో నెలకు అన్ని కూరగాయలకు కలిపి ఆ ఖర్చు అయ్యేది.

- సావిత్రి, వ్యవసాయ కూలీ, పులివెందుల

కొనే పరిస్థితి కనిపించడంలేదు..

మాది ఉమ్మడి కుటుంబం. 10 మంది సభ్యులు ఉంటాం. స్థానికంగా చిన్న కిరాణా షాపు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాం. 15 రోజుల క్రితం టమోటో కిలో రూ.30 ఉండేది. ఇప్పుడు రూ.120 చేరుకుంది. దీంతో కొనే పరిస్థితి లేదు. టమోటో లేనిదే వంట పూర్తవ్వదు.

- ప్రభావతి, గృహిణి, పులివెందుల

పొలంలోనే పంటను దున్నేశాం..

ఏప్రిల్ మొదటి వారంలో అయిదెకరాల్లో టమోటా సాగు చేసాం. పంట బాగా పండింది. కానీ ధర లేక జూన్ మొదటి వారంలో పంటను దున్నేశాం. మూడు లక్షల దాకా నష్టం వాటిల్లింది. పంట దున్నిన తర్వాత టమోటా ధరలు పెరగడం ప్రారంభించాయి.

- మాధురి, రైతు ఆక్కులగారిపల్లి, లింగాల

చెరువులను తలపిస్తున్న రోడ్లు

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని రోడ్లు చెరువులు, బావులను తలపిస్తున్నాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో దెబ్బతిన్న రోడ్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి తులసిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద 6నెలలుగా రోడ్డు బాగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయన్నారు. వాహనాలు నీటి గుంతల్లో పడి దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పాదచారుల దుస్తులపై బురద నీరు పడుతోందన్నారు. రోడ్డు వెడల్పు రెండేళ్లుగా తెలుగు సీరియల్‌లా సాగుతోందన్నారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు, రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ పనులు చేపట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, అమర్, నరసింహారెడ్డి, బద్రి, వెంకటేష్, శివ, రాఘవయ్య, డాక్టర్ సుబ్బారెడ్డి, మాజీ గండి దేవస్థానం చైర్మన్ రమణ పాల్గొన్నారు.



దెబ్బ తిన్న రోడ్లను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

రైతులపై వేధింపులు ఆపకపోతే ఆందోళన



సమావేశమైన అఖిలపక్ష రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - మైదుకూరు

జిల్లాలో రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారుల వేధింపుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తత్ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వెంటనే ఆపాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మైదుకూరులో రైతు సేవా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి గుర్రప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి రైతు సేవా సమితి అధ్యక్షులు ఏవి రమణ తదితరులు హాజరై మాట్లాడారు. రైతు సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమానికి జిల్లాలో రాజకీయాలకతీతంగా సంఘీభావం ప్రకటించాలని కోరారు. గ్రామాల్లో అధికార, ప్రతిపక్ష నాయకులకు వారి అవసరాలకు అనుగుణంగా సహకరించకపోతే రెవెన్యూ అధికారుల ద్వారా ప్రధానంగా విఆర్‌ఒలతో రైతులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు రైతులను జలగల్లా పీడిస్తున్నారని ప్రతి ఫైలుకు రేటు నిర్ణయించారని, లంచం అనేది హక్కుగా మారిందని తెలిపారు. ఇటీవల ఖాజీపేట మండలంలో తుడమలదిన్నె గ్రామంలో రైతు సమస్య మూడేళ్లుగా పరిష్కరించడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించిన కారణంగానే ఒక నిండు రైతు ప్రాణం బలిగొన్నారని తెలిపారు. ఒకపక్క వ్యవసాయం గిట్టుబాటు కాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని మరోపక్క రైతులకు సంబంధించిన భూ సమస్యలు జలగల్లా పట్టిపీడిస్తున్నాయని వాటిని పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. పంట పెట్టుబడి పెరిగిన తర్వాత ఆ కాల వర్షాల వల్ల,పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే రైతుకు అండగా ఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ కోశానా కూడా రైతును ఆదుకోవడం లేదని వాపోయారు. సమావేశంలో కిసాన్ సభ జిల్లా నాయకులు జి. రమణయ్య, రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహదేవుడు , చెక్ పోస్ట్ శ్రీనివాసులు, రాజా, మాధవ రెడ్డి, గోశెట్టి రాఘవేంద్ర, రామ్మోహన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని పురపాలక ఇన్‌ఛార్జి, పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా ఆదివారం వారు మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి స్థానిక చెన్నారెడ్డి కాలనీ, దర్గా వీధిలో పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పట్టణంలో సిసి రోడ్లు, యుజిడి పైప్‌లైన్ అవసరమైన చోట గుర్తించి వెంటనే నివేదికలు తయారు చేసి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎపి పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మాంసంలో నాణ్యత లోపిస్తే చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాంసంలో నాణ్యతలోపిస్తే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని పలు మటన్ దుకాణాలను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ కమిషనర్ మాట్లాడుతూ నాణ్యమైన మటన్‌ను మాత్రమే విక్ర యించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లను వాడకూ డదన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారి ఉన్నారు.

చదువులబాబు రాయలసీమకు గర్వకారణం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నాలుగు దశాబ్దాలుగా బాలల కోసం రచనలు చేస్తూ నిరంతర సాహిత్య కృషీవలుడు అయిన డి.కె.చదువుల బాబు రాయల సీమకు గర్వకార ణమని కాశీవరపు వెంకట సుబ్బయ్య అన్నారు. చైతన్య సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కవి కాశీవరపు వెంకట సుబ్బయ్య సంస్థ కార్యాలయంలో చదువులబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ చదువులబాబుకు అకాడమీ పురస్కారాన్ని ప్రకటించడం అభినందనీ యమన్నారు. కవి కామనూరు రామ్మోహన్ మాట్లాడుతూ చదువుల బాబు వృత్తి, ప్రవృత్తి పిల్లలతో ప్రయాణం చేయడం, తెలుగు భాషోపాధ్యాయుడు కావడం ఆయన అదృష్టమన్నారు. రచయిత గజ్జెల వెంకటేశ్వరరెడ్డి, యువసాహితీ అధ్యక్షులు పల్లా కృష్ణ, రచయిత పల్లా రామారావు, జానపద కళాకారుడు కంబం పాములేటి మాట్లాడారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు,సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

నేటి నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తుల సీశ్వర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం లో విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. ప్రిలిమ్స్ పరీక్ష గడిచి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఈవెంట్స్ నిర్వహించలేదంటే దేనికి సంకేతమని ప్రశ్నించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణ శివారులో ఉన్న శిల్పారామంలో ఆదివారం చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. డిఎస్ఆర్ యువసేన డేని సౌజన్యంతో మా ఊరి సినిమా డిజే డ్యాన్స్ స్టూడియో, పులివెందుల మాస్టర్ మనీ, మాస్టర్ చిట్టి అధ్వర్యంలో శిష్య బృందంచే క్లాసికల్, జానపదం, వెస్ట్రన్ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథిగా పులివెందుల మహేష్, హరి, నృత్య శిక్షకుడు మణి, చిట్టి, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

19 నుంచి సిఐటియు మహాసభలు

జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణ 1వ మహాసభలను ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరా రు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో ఆదివారం సిఐటియు నాయకులు దాసరి విజయ్ మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమంలో అగ్రభాగాన ఉన్న సిఐటియు 1970 లో కలకత్తా నగరంలో స్థాపించబడిందన్నారు. ఐక్యత-పోరాటం అనే నినా దంతో ఏర్పడిన సిఐటియు కార్మికుల పోరాటాలను ఉధృతం చేసేందుకు దేశ వ్యాప్తంగా వినలేని కృషి చేసిందని తెలిపారు. మహాసభలకు సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిలింగ్ మెంబర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యవర్గం పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో రంగం అధ్య క్షులు ఆదాము, అబ్రహం, సభ్యులు కృష్ణ, మున్నా, రాజు, దివాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'రాచమల్లు'కు ఘన సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఇటీవల పెద్దశెట్టిపల్లెకు చెందిన వాలంటీర్ షేక్ మెహరాజ్ భర్త దస్తగిరి (గృహసారధి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. వారి కుటుంబ అవ సరాలకు రూ.2లక్షలు, బాలిక వివాహ సమయానికి రూ.10 లక్షల విలువ చేసే బాండు, పూజ ఇంటర్నేషనల్ స్కూల్లో ముగ్గురు పిల్లలకు 10వ తరగతి వరకు మొత్తం ఫీజు రూ.10 లక్షలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అంద జేశారు. ఇందుకు కృతజ్ఞతగా మెహరాజ్ ఆదివారం ఎమ్మెల్యే కుటుంబ సభ్యు లను ఘనంగా సన్మానించారు. పెద్దశెట్టిపల్లె వైసిపి నాయ కుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరె డ్డి నరసిం హారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, పెద్దశెట్టిపల్లె నాయకులు దస్తగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి బాబా మందిరాలు ముస్తాబు

పులివెందుల రూరల్ : సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలో ఉన్న బాబా మందిరాలు ముస్తాబయ్యాయి. ప్రతి సంవత్సరం పార్నపల్లి రోడ్డులో ఉన్న షిరిడి సాయిబాబా మందిరం వద్ద పెద్ద ఎత్తున ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కూడా దాదాపు 3000 మందికి అన్నదానం చేయనున్నారు. ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని నిర్వాహకులు శ్రీరామ్ తెలిపారు. ఉదయం 5 నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మురళి అన్నారు. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాలన్నీ అలంకరించారు.

బీరం విద్యాసంస్థల అధినేతను వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని పిడిఎస్ఒ రాయలసీమ కన్వీనర్ ఓబులేసు డిమాండ్ చేశారు. స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోహిత్ మృతికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులను, కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డిపై మర్డర్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. అరెస్ట్ చేయడంలో ఎస్‌పి చొరవ చూపాలన్నారు. విద్యాసంస్థల గుర్తింపు శాశ్వతంగా రద్దు చేయాలన్నారు. అక్కడ చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఇష్టమైన పాఠశాల, కాలేజీల్లో చేర్పించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు.



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలో అమీన్ మెడికల్‌షాప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు వైద్యాన్ని అందించడం హర్షణీయమని ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారంలో పట్టణంలోని జడ్‌పి బాలుప ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యశిబిరంలో షుగర్, బిపి, గుండెజబ్బులు, గ్యాస్ట్రిక్ ట్రబుల్, కీళ్ల నొప్పులు, చెవి, ముక్కు, గొంతు, కంటికి సంబంధించిన వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 200మందికి పైగా రోగులను పరీక్షించి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఏదో విధంగా ప్రజలకు సేవలు అందించాలని సంకల్పంతో కడప నుంచి వైద్యులను తీసుకువచ్చి పరీక్ష చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్ శివకుమార్, వైసిపి మైనార్టీ యువనాయకుడు ఎస్‌కె.నిజాముద్దీన్, కరిమిరెడ్డిశివారెడ్డి, గోపికృష్ణారెడ్డి, డాక్టర్లు షేక్‌రబ్బాని, పెంచలయ, పసంజమాం, సాదిక్ సోఫియా, ఎస్ఎండి సోఫా క్లినికల్ ల్యాబ్ కూరగాయల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ఆలయ నిర్వాహకులకు విరాళం అందిస్తున్న మేడా విజయ శేఖర్‌రెడ్డి

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చేపడుతున్న శ్రీరామ ఆలయ నిర్మాణం కొరకు రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన మేడా విజయశేఖర్‌రెడ్డికి స్థానిక నాయకులు, ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివృద్ధికి తన వంతు తాను ఆర్థిక సాయం చేయడమే కాకుండా అన్నివేళలా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆలయం నిర్మించడం వలన ఆధ్యాత్మిక చింతన, భక్తి భావన పెంపొందితాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, గోపినేని హిమగిరినాథ్ యాదవ్, తాటి సుబ్బరాయుడు, శివ, ఆనంద్, వేణు, గొబ్బిళ్ళ నాగయ్య, గొబ్బిళ్ళ చలపతి, తేజ, హరి, అజయ్, ప్రకాష్, ధనుంజయ నాయుడు, శేషారెడ్డి, చుక్కా వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి ఎంఇఒగా పద్మావతి

ప్రజాశక్తి-నిమనపల్లి



ఎంఇఒ పద్మావతి

నిమ్మనపల్లి ఎంఇఒ-1గా తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం పానగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఆదివారం కడపలో జరిగిన జోన్-4 ఎంఇఒల బదిలీల కౌన్సిలింగ్ లో నిమ్మనపల్లి ఎంఇఒ-1గా ఆమెను బదిలీ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఆమె గతంలో మదనపల్లి బాలికోన్నత ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేశారు. త్వరలోనే ఎంఇఒగా బాధ్యతలు చేపడతానని ఆమె తెలిపారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-పీలేరు

పట్టణంలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో వివిధ కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఆదివారం జరిగిన క్యాంపస్ ఎంపికలో పిఎంఆర్ టెక్నాలజీ, నెక్స్ జనెటిక్స్ సిస్టం, యస్ప్రిమినీస్ కంపెనీలు జరిపిన ఇంటర్వ్యూలకు 162 మంది విద్యార్థులు హజరుకాగా వారిలో 34 మంది ఎంపికయ్యారన్నారు. డిక్సన్ టెక్నాలజీస్ కంపెనీకి 52 మంది విద్యార్థులు ఉపాధి కోసం అర్హత సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కె. నాగార్జునరెడ్డి, డైరెక్టర్లు ఎం.లోకేశ్వర్ రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, పి. జనార్దన్‌రెడ్డి, ఆర్. సుధానంద రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సుండుపల్లి



బాధితుడితో జనసేన నాయకులు

మండల కేంద్రం సుండుపల్లిలోని వినాయకనగర్‌లో నివాస ముంటున్న డయాలసిస్ వ్యాధిగ్రస్తుడు రమణకు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకుడు అతికారి దినేష్ మాట్లాడుతూ ఆదపలో ఉన్నవారికి జనసేన అండగా ఉంటుందని అన్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ ఆదర్శంగా తీసుకొని మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో మండల జనసేనపార్టీ నాయకులు ఒంటేరు రాజా, ఓబులేసు, రెడ్డిరాణి, సలీం పలువురు జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలో ఆదివారం సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు వైసిపిలో చేరాయి. పెద్దదుద్యాలకు చెందిన నాయకులు శివచంద్రారెడ్డి, వరకుమార్‌రెడ్డి, సుధాకర్, నీలకంఠారెడ్డి, భూపాల్, రామచంద్రారెడ్డి, మధు, శ్రీను, రమేష్, భాను, అమర్,శేఖర్, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, వాసు, రెడ్డి, సుబ్బారాయుడు, సురేష్, మధు, చంద్ర, ప్రతాప్, సురేష్, లక్ష్మీపతి, వర్ధప్రతాప్‌రెడ్డితోపాటు పలు కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సుమంత్ యాదవ్, నాయకులు మణికంఠారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
సోమవారం 3 జులై 2023
5
వైఎస్ఆర్



నేటి ధర్నాను జయప్రదం చేయండి: డివైఎఫ్ఐ

కడప అర్బన్ : ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా ను నిరుద్యోగ అభ్యర్థులు జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై,కానిస్టేబుల్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి అరు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఈవెంట్స్ నిర్వహించలేదని తెలిపారు. **బద్వేల్ :** ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు.

నాసిరకంగా రాజీవ్ పార్క్ పనులు!



తూతూమంత్రంగా ప్రహరీ నిర్మాణం - రెండేళ్లుగా నత్తనడకన పనులు - సిఎంచే ప్రారంభోత్సవానికి కసరత్తు

రాజీవ్‌పార్క్ పనుల నాణ్యతపై సందేహం కలుగుతోంది. పార్కు వెలుపలి ప్రాంతంలోని ప్రహరీ నిర్మాణ పనుల తీరును చూస్తే అవు ననే సమాధానం లభిస్తోంది. కడప నగర ప్రజానీకం సేద తీరడానికి ఉద్దేశించిన రాజీవ్‌పార్క్ పనులపై నగర పాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రెండేళ్ల కిందటి నుంచి సాగు తున్న పనుల తీరు విస్మయాన్ని కలిగిస్తోంది. రెండ్రోజుల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సమాయత్త మవుతున్న ఉరుకులు పరుగులు మీద నిర్మాణ పనులు పూర్తి చేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడపలోని రాజీవ్‌పార్క్ పనులు ఆగమేఘాల మీద సాగుతున్నాయి. 2021 జులైలో రూ.1.37 కోట్లతో పార్క్ నిర్మాణ పనులు, రూ. 5.6 కోట్లతో రాజీవ్‌మార్గ్ నిర్మాణ పనులు చేపట్టారు. 2021 జులై ఐదున వెంకటేశ్వర కాంట్రాక్ట్ ఏజెన్సీ టెండరు దక్కించుకుని పనులు చేపట్టింది. అగ్రిమెంట్ దశ నుంచి తొమ్మిది నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉంది. వీటితోపాటు ఎలక్ట్రిఫికేషన్, ఓఎటి, ప్లాంటే షన్ వంటి ఐదు రకాల అనుబంధ పనుల్ని జత కలపడంతో గడువు పొడిగించినట్లు తెలుస్తోంది. అగ్రిమెంట్ కుదిరిన అనంతరం కాంట్రా క్టర్ ఆగమేఘాల మీద పనులు చేపట్టారు. కొంతకాలం పనులు చేప ట్టిన అనంతరం బిల్లుల చెల్లింపులు చేయకపోవడంతో పనుల్ని నిలిపి వే శారు. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముతున్న నేపథ్యంలో జి ల్లా రాజకీయ నాయకత్వం రాజీవ్‌మార్గ్ నిర్మాణ పనులు పూర్తి చేయ డంపై దృష్టి సారించింది. దీంతో రాజీవ్‌మార్గ్, పార్క్ పనుల్లో కదలిక కనిపించింది. ఈనేపథ్యంలో రాజీవ్‌పార్కు, మార్గ్ పనులు ఊపందు కున్నాయి. ఈనెల ఐదున రాజీవ్‌మార్గ్, పార్క్ పనుల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేయను న్న నేపథ్యంలో కార్పొరేషన్ యంత్రాంగం దృష్టి సారించింది. ఏడా దిన్నర కిందటి నుంచి రాజీవ్‌పార్క్ దిగువ ప్రాంతంలోని ప్రహరీ పాత పునాధులపైనే దర్శనమిస్తోంది. అటువంటి పాత బేస్‌మట్టం పైనే నిర్మాణ పనుల్ని పూర్తి చేయడం విస్మయాన్ని కలిగించింది. పాత బేస్‌మట్టపు రాళ్లు కదిలిపోయినప్పటికీ గమనిం చకపోవడం, విస్మ రించడం పార్క్ పనుల నాణ్యతపై సందేహాల్ని రేకెత్తిస్తోంది. బాహా టంగా బయటికి కనిపించే బేస్‌మట్టపు పనుల్ని సరి చేయని నేపథ్యంలో రాజీవ్‌మార్గ్, పార్క్ అదనపు విభా గాల పనుల అంతర్గత నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉంటాయోననే విషయంలో సందేహం కలుగుతోంది. రాజీవ్‌పార్క్ ప్రహరీ నాసిరకపు పనుల గురించి నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ రత్నమరాజును సం ప్రది ంచగా ప్రహరీ పనుల్ని ప్లాస్టింగ్ పనులతో కలిపి పూర్తి చేస్తామని పేర్కొనడం గమనార్హం.



నాసిరకంగా ఉన్నప్రహరీ నిర్మాణం

పనులు త్వరితగతిన పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి ప్రారంభించబోయే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల పులివెందుల పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటించే ప్రాంతాలను, పనులను ఆదివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యమంత్రి ప్రారం భించ బోయే నగరవనం, గరండాల్ , మున్సిపల్ కార్యా లయం, హాకీ కోర్టు, క్రికెట్ స్టేడియం, ఇంటిగ్రేడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, నైపుణ్యాభివృద్ధి కళాశాల తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించే అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం ఆయన హాకీ స్టేడియంలో హాకీ స్టిక్కుతో అధికారులతో కాసేపు క్రీడను ఉత్సాహంగా ఆడారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కమిషనర్ వివి నరసింహారెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ సిద్ధారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



హాకీ ఆడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ఒబేరాయ్ హోటల్ నిర్మాణ స్థలం పరిశీలన

జమ్మలమడుగు రూరల్ : ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా గండికోట పర్యాటక ప్రాంతంలో సుప్రసిద్ధ ఒబేరాయ్ సంస్థ స్థాపించనున్న 5 స్టార్ హోటల్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు.

'డాక్టర్ వైఎస్ఆర్ మ్యూజియం' కలను నిజం చేద్దాం

ఇంటాక్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - కడప అర్బన్

పాత కలెక్టరేట్‌లోని కార్యాలయాలను కొత్త కలెక్టరేట్లోకి మార్చాక పాత కలెక్టరేట్ భవనాన్ని స్టేట్ ఆర్కియాలజీ మ్యూజియంగా మార్చాలని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భావించారని, ఆ కలను నిజం చేసేందుకు అందరూ ముందుకు రావాలని నగర ప్రముఖులు, ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద, వ్యాపార తదితర అన్ని వర్గాల సంఘాల ప్రతినిధులు తీర్మానించారు. భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో ఆదివారం పాత కలెక్టరేట్ లోని సంస్థ కార్యాలయంలో ఆ భవన సంరక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తొలుత డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. పాత కలెక్టరేట్‌ను రాష్ట్ర మ్యూజియంగా మార్చాలన్న డాక్టర్ వైఎస్సార్ కలను నిజం చేసేందుకు సీమకే తలమానికమైన ఈ భవనం జాతికి విలువైన వారసత్వ సంపదగా రక్షించుకోవాలన్నారు. ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, కడప జ్యువెలరీ సంఘం గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, ఇంటాక్ పూర్వ కన్వీనర్ ఎస్.ఎలియాస్ రెడ్డి, డాక్టర్ కోట మృత్యుంజయరావు, డాక్టర్ మూల మల్లికార్జునరెడ్డి, కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎంతో విలక్షణమైన, అత్యంత విలువైన పాత కలెక్టరేట్ భవనాన్ని రక్షించుకునే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని, ఇందులో డాక్టర్ వైఎస్సార్ పేరిట మ్యూజియాన్ని ఏర్పాటు చేద్దామని సూచించారు. కార్యక్రమంలో సైక్రియాటిస్ట్ డాక్టర్ అశోక్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసులు, ధార్మికవేత్త వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు జోజిరెడ్డి, మధు, సూరిబాబు, మానవతా సంస్థ ప్రతినిధి బాల యల్లారెడ్డి, లయన్ సంజీవరెడ్డి, ఏఆర్ ప్రతినిధి స్వరూపరాణి, పోతుల ట్రస్టు చైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి, కొండూరు జనార్ధన రాజు, శైలేంద్రనాథ్, హోటల్స్ సంఘం అధ్యక్షులు రషీద్ ఖాన్, రెడ్డి సేవా సమితి కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, నాగమునిరెడ్డి కూడా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నపరెడ్డి

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్

భీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో విద్యార్థి అనుమానాస్పద మృతి పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాజీపేట మండల పరిధిలోని భీరం శ్రీధర్ రెడ్డి స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న సోహిత్ అనే విద్యార్థి మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై పాఠశాల యాజమాన్యం స్పందించక పోవడం దారుణమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిషత్ దృష్ట్యా అవసరమైతే ఆ పాఠశాల నిర్వహణ బాధ్యతను జిల్లా విద్యాశాఖ తీసుకోవాలని తెలిపారు.

సిసి కెమెరాల పుటేజ్ బయటపెట్టాలి

బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో రికార్డు అయినా సిసి పుటేజ్‌లను బహిర్గంతం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న డిమాండ్ చేశారు. నగరంలోని పిడిఎస్ యు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోహిత్ విద్యార్థి పై శుక్రవారం రాత్రి వార్డెన్ దాడి చేశాడని, బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్న సందర్భంలో సిసి ఫుటేజ్ పరిశీలన ఎంతో అవసరం అన్నారు. తోటి విద్యార్థులను పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

పోరుమామిళ్ల టౌన్ : ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామం దగ్గర బేరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలో నిన్న శనివారం ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహెల్ మృతి కి కారణమైన భీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ భీరం సుబ్బారెడ్డిని, పాఠశాల ప్రిన్సిపన్‌ను వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి అన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కడప : కడప ఆఫీసర్స్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. దాదాపు 500 మంది మెడికల్ క్యాంపులో పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. మెడికల్ క్యాంపులో వైద్య నిపుణులు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపును కలెక్టర్ విజయ్ రామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆఫీసర్స్ క్లబ్ మెంబర్స్ అందరూ కుటుంబ సభ్యులతో ఆఫీసర్స్ క్లబ్ కు వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాల్గొనేలా మునుముందు రెస్టారెంట్, స్త్రీలకు ప్రత్యేక జిమ్ము, యోగా సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్లబ్‌లో పిల్లలకు సపరేట్ కోచ్‌లను నియమించి జిమ్ము, స్విమ్మింగ్, టెన్నిస్, షటిల్ నేర్పిస్తామని తెలిపారు. కడప ఆఫీసర్స్ క్లబ్‌కు సంబంధించి వివిధ అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తిచేయాలని క్లబ్ కార్యదర్శి డాక్టర్ పి. ఎదుబుషన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ ధర్మచంద్రా రెడ్డికి సూచించారు. కడప ఆఫీసర్స్ క్లబ్ వారు నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు, నర్సులను, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఓ ధర్మచంద్రారెడ్డి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్

పాఠ్యాంశాల తొలగింపు దారుణం

- జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 72 సైన్సు అవార్డులను రద్దు చేయడం, సైన్సు చరిత్ర పాఠ్యాంశాలను తొలగించడం దారుణమని జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పీఠిక ముద్రణలో సెక్యులర్ ,సోషలిస్ట్ పదాల తొలగింపు,సైన్స్ అవార్డుల రద్దు, పాఠ్యాంశాల తొలగింపు' అనే అంశంపై జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.డి. దేవదత్తం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అనేక ఏకపక్ష నిర్ణయాలను చేస్తూ ఉందని విమర్శించారు. అశాస్త్రీయ అంశాలను జొపిస్తూ శాస్త్రీయ అంశాలను తొలగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 'ఆవర్తన పట్టికను', 'డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని' తొలగించారని పేర్కొన్నారు. ఔత్సాహిక యువ శాస్త్రవేత్తలకు, సైన్స్ అధ్యాపక, ఉపాధ్యాయులకు ప్రోత్సాహకంగా అందజేసే 72 అవార్డులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ మనది మిశ్రమ సంస్కృతి అన్నారు. అనేక కులాలు, మతాలు, భాషలు కలిగినటువంటి దేశంలో ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలసి జీవించుటకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాగ్యతంతో కూడినటువంటి ఒక మంచి రాజ్యాంగాన్ని మన పెద్దలు అందించారని తెలిపారు. ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారంగా అశాస్త్రీయ భావజాలాన్ని పాఠ్యాంశాలలో పొందుపరుస్తూ ప్రజలను మూఢాచారులుగా, తాము చెప్పినట్లు పడి ఉండే విధంగా తయారు చేస్తున్నదని విమర్శించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగం, మౌలిక సూత్రాలను తుడిచి వేస్తున్నారని విమర్శించారు. ఇది భావవాదానికి, భౌతిక వాదానికి మధ్య జరుగుతున్న పెద్ద పోరాటమని చెప్పారు. అనంతరం యుటిఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, ప్రముఖ లాయర్ గురవయ్య మాట్లాడారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కె. సరస్వతి, ఉపాధ్యాయురాలు కృపావేని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, మాజీ విద్యార్థి నాయకుడు భాస్కర్ , యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రూత్ ఆరోగ్య మేరీ, హేతువాద సంఘం నాయకులు శివారెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు శివరాం, డివైఎఫ్ఐ నగర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జన విజ్ఞాన వేదిక నాయకులు, జన విజ్ఞాన వేదిక సమతా కమిటీ నాయకురాలు కామేశ్వరమ్మ పాల్గొన్నారు.

సీనియర్ హాకీ క్రీడాకారుడికి నివాళులు

కడప : సీనియర్ హాకీ క్రీడాకారుడు నేషనల్ ప్లేయర్ కృపావరం(కుప్పి) పేరు మీద ఆదివారం స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో సెవెనర్స్ హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. తొలుత కుప్పి చిత్రపటానికి సుభాన్ బాష, సీనియర్ హాకీ క్రీడాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాకీ అసోసియేషన్ కార్యదర్శి సుభాన్ బాష మాట్లాడుతూ జాతీయ హాకీ క్రీడాకారుడైన కృపావరం పేరు మీద హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అతను ఒక మంచి హాకీ క్రీడాకారునిగా జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారని అని కొనియాడారు. స్పోర్ట్స్ కోట లో ఆర్టీసీ సంస్థలో ఉద్యోగం చేస్తూ మరణించడం చాలా బాధాకరమైన అన్నారు. కార్యక్రమంలో కుప్పి సోదరుడు ఇమ్మానియేల్‌ను సీనియర్ హాకీ క్రీడాకారులు సన్మానించారు. అనంతరం హాకీ టోర్నమెంటును ప్రార ంభించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, హాకీ క్రీడాకారులు రమేష్, సుధాకర్, చూడమనివర్మ, రాంబాబు, విల్యామ్స్, భాస్కర్, సందీప్, కీర్తి,ప్రవీణ్, బాషా, చీఫ్ కోచ్ అమృత్ రాజ్, కోచ్‌లు పాల్గొన్నారు.



కృపావరం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్రీడాకారులు

సహకారాన్ని అందించడమే ధ్యేయం

బ్యాంకును లాభాల బాట పట్టిస్తాం
రూ.9.73 కోట్ల లాభాన్ని ఆర్జిస్తాం
డిసిసిబి సిఇఒ రాజేందర్ వెల్లడి

ప్రజాశక్తి - కడపప్రతినిధి

ప్రతిఒక్కరికీ సహకారాన్ని అందించడమే ధ్యేయం. ఇందు లోభాగంగానే జిల్లాలో గడపగడపకూ సహకార బ్యాంకు పేరిట అవేర్‌నెస్ కార్యక్రమం చేపట్టాం. దీంతో జిల్లా కో-ఆపరేటివ్ సహ కార బ్యాంకు లాభాల బాట పట్టడం ఖాయం. ఈఏడాది కనీసం రూ.9.73 కోట్ల లాభాన్ని ఆర్జించడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నాం. ఇందులోభాగంగా 2023-24 సంవత్సరంలో రూ.29 19 కోట్ల రుణాలను అందిస్తాం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దీర్ఘ కాలిక, స్వల్పకాలిక రుణాల కింద రూ.534 కోట్ల మేర వ్యవసాయం సహా మిగిలిన రంగాలకు రుణాలను అందించే దిశగా ముందుకెళ్తు న్నామని పేర్కొంటున్న డిసిసిబి సిఇఓ రాజేందర్‌తో ప్రజాశక్తి ముఖా ముఖి...



ముఖా ముఖి..

సహకార విస్తరణ ప్రణాళికల్ని తెలపండి?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం. ఇందులోభాగంగా గడపగడపకూ సహకార బ్యాంకు కళాజాతా పేరిట ప్రతిగడపా తొక్కాలని నిర్ణయించుకున్నాం. దీంతో రుణ రికవరీ, డిపాజిట్లు శాతాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పకోవచ్చు. దీంతోపాటు కస్టమర్ హైరింగ్ సెంటర్స్, జగనన్న పాల వెల్లువ వంటి వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్నాం.

ప్రాథమిక సహకార సంఘాలు ఎన్ని?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 72 ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. కడప జిల్లాలో 47, అన్నమయ్య జిల్లాలో 25 సహకార సంఘాలున్నాయి. వీటి ద్వారా డిసిసిబి కార్యకలాపాలను విస్తృతీకరిస్తాం.

చురుకైన ప్రాథమిక సహకార సంఘాల గురించి తెలపండి?

డిసిసిబి ఆధ్వర్యంలోని 72 ప్యాక్స్‌లో 30 ప్రాథమిక సహకార సంఘాలు చురుకుగా ఉన్నాయి. సదరు 30 ప్రాథమిక సహకార సంఘాలు చురుకుగా పని చేస్తే ఆశించిన లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంది.

ఖరీఫ్ ప్రణాళిక లక్ష్యాల్ని వివరించండి?

ప్రస్తుత ఖరీఫ్‌లో రూ.500 కోట్ల రుణాల్ని అందించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం. ఇందులో వ్యవసాయ రుణాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. గతేడాది రూ.400 కోట్ల మేర రుణాల్ని అంది ంచాం. ఈఏడాది డిసిసిబి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించి తీరుతాం.

డిసిసిబి రుణ విభాగాలేమిటి?

జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు రూ.500 కోట్ల నిర్దేశిత రుణాల్లో వ్యవసాయం, డ్వాక్రా, హౌసింగ్, రియల్‌ఎస్టేట్, బంగారు రుణాల కింద రుణాల్ని అందించాలనే ఆలోచనలు ఉన్నాయి. వ్యవసాయ రుణాలు మొదలుకుని మిగిలిన విభాగాల రుణాల్ని పకడ్బందీగా పరిశీలన చేసిన తర్వాత రుణదారులకు రుణాలు అందించడం జరుగుతుంది.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వ్యవసాయ రుణ వివరాలు తెలపండి?

జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో 72 వేల మందికి వ్యవసాయ రుణాలు అందించనున్నాం. ఇందులో కడప జిల్లాలో 52,880 మంది, అన్నమయ్య జిల్లాలో 17,120 మంది రైతులకు రుణాలు అందించాలని నిర్ణయించాం.

డిసిసిబి లాభాల ఆర్జన లక్ష్యమెంత?

జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ద్వారా రూ.9.73 కోట్ల లాభాల్ని ఆర్జించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. కొంత మేరకు లాభాల దిశగా పురోగమిస్తున్నామని చెప్పకోవచ్చు. భవిష్య త్‌లో మరిన్ని లాభాలతో కూడిన మార్కెట్ వాటాలను విస్తరిస్తాం.

బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల గుర్తింపు రద్దు

తాత్కాలిక నిలుపుదల

- తల్లిదండ్రుల విజ్ఞప్తి, విద్యార్థుల భవిష్యత్ కోసమే నిర్ణయం
- సోహిత్ పోస్టుమార్టం నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- పాఠశాల సందర్శనలో నిజనిర్ధారణ కమిటీ బృందం వెల్లడి

ప్రజాశక్తి -ఖాజీపేట

మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సోహిత్(11) శనివారం అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతి ఘటనకు సంబంధించి నిజా నిజాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐదుగురు ఉన్నత అధికారులతో కూడిన నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈనేపథ్యంలో కమిటీ బృందం ఆదివారం పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహెత్ మృతి ఘటనకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము విచారించేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, వసతిగృహ వార్డెన్, విద్యార్థుల తల్లిదండ్రులను నుంచి వివరాలు తెలుసుకొని ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించినట్లు చెప్పారు. విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికుల ఆందోళన, పాఠశాల యాజమాన్యం స్పందించకపోవడం వంటి కారణాలతో పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ డిఇఒ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ప్రస్తుతం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు, విద్యార్థుల భవిష్యత్ ఆకాక్షించి పాఠశాల గుర్తింపును తాత్కాలికంగా నిలుపుదల చేశామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నిజనిర్ధారణ కమిటీ నివేదిక, విద్యార్థి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలుంటాయని తెలిపారు. తల్లిదండ్రులను ఫోన్‌ద్వారా సంప్రదించి వారి అభిప్రాయాలను తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలను కొనసాగించాలని తల్లిదండ్రుల సమావేశంలో చాలామంది కోరారని చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి చర్యలు చేపడుతామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ పట్ల ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని పేర్కొన్నారు. నిజనిర్ధారణ కమిటీలో డిప్యూటీ డిఇఒ రాజగోపల్‌రెడ్డి, ఏడీ దేవరాజు, మండల విద్యాశాఖాధికారులు నాగస్వర్ణలత, సత్య నాగరాజు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిజనిర్ధారణ కమిటీ సభ్యులు

కామన్ సీనియార్టీతోనే ఎంఇఒపోస్టుల భర్తీ : ఫ్యాప్టో

ప్రజాశక్తి - కడప అర్బన్


ఎంఇఒ-1 పోస్టుల పేరుతో భర్తీ చేస్తున్న ఎంఇఒ పోస్టులను ఏకీకృత సీనియారిటీ అయిన ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికనే భర్తీ చేయాలని ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం ఆర్‌జెడికి ఎం.వెంకటకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ కామన్ సీనియారిటీ ప్రకారం ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే కట్టబెట్టేలా ఉత్తర్వులు జారీ చేయడం తగదన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా, గతంలో తీసుకున్న నిర్ణయాలకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని విమర్శించారు. జి.వో 154 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1154 ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను రద్దుచేసి వాటి స్థానంలో ఎంఇఒ-1 గా 13 పోస్టులను, ఎంఇఒ-2 గా 679 పోస్టులను సృష్టించారని చెప్పారు. ఏ మండలాలకు కేటాయించారో స్పష్టత లేదని వాపోయారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను ఎంఈఓ-1 పేరుతో భర్తీ చేయడం సరికాదన్నారు. మండలాలలో ఖాళీగా ఉన్న ఎంఇఒ పోస్టులను ఎంఈఓ-1 గా పేరు మార్చాలంటే ఇంతకుముందు ఇచ్చిన జీవోలు 72, 73, 74 ప్రకారం సాధ్యం కాదన్నారు. జీవో 73 కేటగిరి-1 క్లాస్-4 ప్రకారం ఉమ్మడి యాజమాన్యంలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతలు ద్వారా కానీ, ఉమ్మడి యాజమాన్యంలోని(ప్రభుత్వ జిల్లా పరిషత్) గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల బదిలీల ద్వారా కానీ భర్తీ చేయకుండా కేవలం ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రధానోపాధ్యాయుల ద్వారా మాత్రమే భర్తీ చేయడం వల్ల జడ్‌పి ఉపాధ్యాయులకు తీరని నష్టం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ టి యు అధ్యక్షులు రమణారెడ్డి, బాల గంగిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, గురుమోహన్, ఎపిటిఎఫ్ 1938 నాయకులు అబ్దుల్లా, ఏపీపీఎఫ్ 257 నాయకులు ఖాదర్‌బాష, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి కొండయ్య పాల్గొన్నారు.

ఈవెంట్ తక్షణమే నిర్వహించాలి

ప్రజాశక్తి - కడప

ఎస్ఐ,కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు రాసి నెలలు గడుస్తున్నా ఈవెంట్స్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో నిరుద్యోగ యువత, ఆశావాహులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బండి సుమంత్ కుమార్ మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను తీవ్రమైన నిరాశ మిగిల్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయస్సు 62కు పెంచి రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలను మరింత దూరం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ కోసం ముఖ్యంగా డీఎస్సీ, గ్రూప్ 2,3,4 పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే క్వాలిఫై అయిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్ నిర్వహించాలని లేనిపక్షంలో అభ్యర్థులను, నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షుడు వంశీ యాదవ్, ప్రభు కుమార్, చక్రి, ప్రవీణ్, దిలీప్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ సైన్స్ స్కూల్ సదస్సుకు ఆకేపాటి శ్రీయ



కడప అర్బన్ : నగరంలోని ఎర్రముక్కపల్లి నివాసి ఆకేపాటి శ్రీయ జాతీయస్థాయిలో భారత ప్రతినిధిగా ఐఎస్ఎస్ -2023కు ఎంపికైంది. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నోలజీ ఆధ్వర్యంలో ఐఐ స్‌సి బెంగళూరు వారు నిర్వహించిన కెవిపివై పరీక్షలో 12 వ ర్యాంక్ సాధించింది. తదనంతరం రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ బెం గళూరు వారు నిర్వహించిన రెండంచల రాత, మౌఖిక పరీక్షలో ప్రతిభ కనబర్చి భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే ఐదుగురి సైన్స్ స్టూడెంట్స్‌లో ఒక్కరిగా ఎంపికై, సదస్సుకు బయలుదేరి సిడ్నీ చేరుకున్నారు. ఈ నెల 2 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న సదస్సుకు ఆస్ట్రేలియా, చైనా, జపాన్, ఇండియా, థాయిలాండ్,ఇంగ్లాండ్, అమెరికా నుంచి దాదాపు 140 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఐఐటి బొంబాయిలో 4 సంవత్సరాల కంప్యూటర్ సైన్స్ కోర్స్‌లో ప్రవేశం పొందారు. ఈమె సోదరి శ్రీజ ఐఐటి ఖరగపూర్‌లో 4వ సంవత్సరం ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తుండగా, తల్లిదండ్రులు ఆకేపాటి శ్రీనివాసుల రెడ్డి, సుభాషిణి నగరపాలక ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులుగా ఉన్నారు.



వార్డు పర్యటనలో మనోహర్ రెడ్డి, వరప్రసాద్, కమిషనర్

సిసి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని పురపాలక ఇన్‌ఛార్జి, పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా ఆదివారం వారు మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి స్థానిక చెన్నారెడ్డి కాలనీ, దర్గా వీధిలో పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పట్టణంలో సిసి రోడ్లు, యుజిడి పైప్‌లైన్ అవసరమైన చోట గుర్తించి వెంటనే నివేదికలు తయారు చేసి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎపి పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మాంసంలో నాణ్యతలోపిస్తే చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాంసంలో నాణ్యతలోపిస్తే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని పలు మటన్ దుకాణాలను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ కమిషనర్ మాట్లాడుతూ నాణ్యమైన మటన్‌ను మాత్రమే విక్రయించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లను వాడకూడదన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారి ఉన్నారు.



మటన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

చదువులబాబు రాయలసీమకు గర్వకారణం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



చదువులబాబును సన్మానిస్తున్న సాహిత్యాభిమానులు

నాలుగు దశాబ్దాలుగా బాలల కోసం రచనలు చేస్తూ నిరంతర సాహిత్య కృషీవలుడు అయిన డి.కె.చదువుల బాబు రాయల సీమకు గర్వకారణమని కాశీవరపు వెంకట సుబ్బయ్య అన్నారు. చైతన్య సాహిత్య కళావేదిక ఆధ్వ ర్యంలో ఆదివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కవి కాశీవరపు వెంకట సుబ్బయ్య సంస్థ కార్యాలయంలో చదువులబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ చదువులబాబుకు అకాడమీ పురస్కారాన్ని ప్రకటించడం అభినందనీయమన్నారు. కవి కామనూరు రామ్మోహన్ మాట్లాడుతూ చదువుల బాబు వృత్తి, ప్రవృత్తి పిల్లలతో ప్రయాణం చేయడం, తెలుగు భాషోపాధ్యాయుడు కావడం అయన అదృష్టమన్నారు. రచయిత గజ్జల వెంకటేశ్వరరెడ్డి, యువసాహితీ అధ్యక్షులు పల్లా కృష్ణ, రచయిత పల్లా రామారావు, జానపద కళాకారుడు కంబం పాములేటి మాట్లాడారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు,సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

నేటి నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తుల సీశ్వర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. ప్రిలిమ్స్ పరీక్ష గడిచి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఈవెంట్స్ నిర్వహించలేదంటే దేనికి సంకేతమని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న తులసీశ్వర్, నాగేంద్ర



నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణ శివారులో ఉన్న శిల్పారామంలో ఆదివారం చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. డిఎస్ఆర్ యువసేన దేని సౌజన్యంతో మా ఊరి సినిమా డిజే డ్యాన్స్ స్టూడియో, పులివెందుల మాస్టర్ మనీ, మాస్టర్ చిట్టి అధ్వర్యంలో శిష్య బృందంచే క్లాసికల్, జానపదం, వెస్ట్రన్ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథిగా పులివెందుల మహేష్, హరి, నృత్య శిక్షకుడు మణి, చిట్టి, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

19 నుంచి సిఐటియు మహాసభలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు పట్టణ 1వ మహాసభలను ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో ఆదివారం సిఐటియు నాయకులు దాసరి విజయ్ మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమంలో అగ్రభాగాన ఉన్న సిఐటియు 1970 లో కలకత్తా నగరంలో స్థాపించబడిందన్నారు. ఐక్యత-పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సిఐటియు కార్మికుల పోరాటాలను ఉధృతం చేసేందుకు దేశ వ్యాప్తంగా వినలేని కృషి చేసిందని తెలిపారు. మహాసభలకు సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిలింగ్ మెంబర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యవర్గం పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో రంగం అధ్యక్షులు ఆదాము, అబ్రహం, సభ్యులు కృష్ణ, మున్నా, రాజు, దివాకర్ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

రారెత్తిస్తున్న టమోటా ధర

కిలో రూ.120 - మరో 45 రోజులు ఇంతే..!



ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఏ కూరగాయలు లేకున్నా.. కనీసం టమోటా ఉంటే చాలు ఏదోకటి వండుకుని కడుపునింపుకోవచ్చు అనేది సామాన్య, మధ్య తరగతి ప్రజల అభిప్రాయం. ప్రస్తుతం అది పూర్తిగా విరుద్ధం. టమోటా ధర సామాన్య, మధ్య తరగతి వారికి అందే పరిస్థితిలో లేదు. కూరగాయల ధరలన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. మార్కెట్ వెళ్లి ఏ కూరగాయ కొనాలన్నా గుండె గుభేలుమంటోంది. ఏమి కొనలేక అల్లాడిపోతున్నారు సామాన్య జనం. ఒక్కోసారి కిలో రూ.1అన్నా కొనేవారులేక పొలం, రోడ్లపై పారేశారు. ఇప్పుడు టమోటా బంగారం అయింది. కిలో రూ.120 ధర పలుకుతోంది. ఈ ధర మరో 45 రోజులపాటు ఇలానే కొన సాగుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి టమోటాకు ధర లేక రైతులు దాని సాగుపై ఆసక్తి చూపలేదు. అంతేందుకు గత నెలలో టమోటాకు గిట్టుబాటు ధర లేదని రైతులు పొలాల్లోనే దిగుబడిని వదిలేశారు. ఈ నేపథ్యంలో విస్తీర్ణం బాగా తగ్గిపోవడంతో టమోటాకు డిమాండు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

సంపాదనంతా కూరగాయకే..

స్థానిక దుకాణాల్లో కిలో టమోటా రూ.120తో కొన్నాను. వంటలో టమోటా తప్పనిసరి కావడంతో కొనుగోలు చేయక తప్పలేదు. మా కుటుంబానికి రెండు రోజులకు మించి రావు. ఈ లెక్కన నెలకు టమోటాలకే రూ.2 వేలు వెచ్చించాల్సి వస్తుంది. గతంలో నెలకు అన్ని కూరగాయలకు కలిపి ఆ ఖర్చు అయ్యేది.

- సావిత్రి, వ్యవసాయ కూలీ, పులివెందుల

కొనే పరిస్థితి కనిపించడంలేదు..

మాది ఉమ్మడి కుటుంబం. 10 మంది సభ్యులు ఉంటాం. స్థానికంగా చిన్న కిరాణా షాపు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాం. 15 రోజుల క్రితం టమోటో కిలో రూ.30 ఉండేది. ఇప్పుడు రూ.120 చేరుకుంది. దీంతో కొనే పరిస్థితి లేదు. టమోటో లేనిదే వంట పూర్తవ్వదు.

- ప్రభావతి, గృహిణి, పులివెందుల

పొలంలోనే పంటను దున్నేశాం..

ఏప్రిల్ మొదటి వారంలో అయిదెకరాల్లో టమోటా సాగు చేసాం. పంట బాగా పండింది. కానీ ధర లేక జూన్ మొదటి వారంలో పంటను దున్నేశాం. మూడు లక్షల దాకా నష్టం వాటిల్లింది. పంట దున్నిన తర్వాత టమోటా ధరలు పెరగడం ప్రారంభించాయి.

- మాధురి, రైతు ఆక్కులగారిపల్లి, లింగాల

'ఒంటెద్దు' చూపు.. అభివృద్ధి వైపు

అక్షర జ్ఞానం అభివృద్ధికి మూలం-నిరుపేదలకు ఆపన్నహస్తం



రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులతోఒంటెద్దు రామలింగారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గంలో మారుమూల గ్రామంలో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు వందల మందికి విద్య ఉపాధి అవకాశాలు చూపించడంలో నిమగ్నమైన ఒంటెద్దు రామలింగారెడ్డిపై 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం. కొండాపురం మండలం, ఎస్.తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతుబిడ్డ ఒంటెద్దు శివలింగారెడ్డి, ఈశ్వరమ్మ రెండవ కుమారుడు రామలింగారెడ్డి. ఆయన చూపు అభివృద్ధి వైపు పడింది. ఒకప్పుడు బాగా కష్టపడి అందరి మాదిరే చదువుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించాడు. అనంతరం ఆయన బడుగు, బలహీన, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిరుపేదల విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారిని తీర్చిదిద్దారు. అలా ఆయన వల్ల లబ్ధిపొందిన చాలా మంది నేడు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ఒక వ్యక్తి అభివృద్ధి అక్షరజ్ఞానం తోనే సాధ్యమన్నారు. చదువు సంస్కారంతోపాటు సాటి మనిషి పట్ల సానుభూతిని చూపగలదని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలని మనసాక్షి చెబుతుంది. ఆ చదువే తనను మనిషిలా చేసి పది మందికి అండగా నిలిచేలా చేసింది. ఈ రోజు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి బయటికి వచ్చి నేనే ఇఆర్‌పి టెక్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి ఉపాధి చూపిస్తున్నాను. తన సేవలు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ గుర్తించి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాక తన పని విధానాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి ఉత్తేజం ఇచ్చిందన్నారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసై టీలో అందరినీ కలుపుకొని ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై క్రమ శిక్షణతో ముందుకెళతానని వివరించారు. రెడ్డి జాతి సమస్యల పట్ల అవ గాహన పెంచుకొని ఆ జాతి ఐక్యత, అభివృద్ధికి అన్ని విధాలా చేయూ తనిస్తానని తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ వై.సురేంద్రరెడ్డికి, వెంకటేశ్వరరెడ్డికి, కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఒంటెద్దు రామలింగారెడ్డి

చెరువులను తలపిస్తున్న రోడ్లు

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని రోడ్లు చెరువులు, బావులను తలపిస్తున్నాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో దెబ్బతిన్న రోడ్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి తులసిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద 6నెలలుగా రోడ్డు బాగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయన్నారు. వాహనాలు నీటి గుంతల్లో పడి దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పాదచారుల దుస్తులపై బురద నీరు పడుతోందన్నారు. రోడ్డు వెడల్పు రెండేళ్లుగా తెలుగు సీరియల్‌లా సాగుతోందన్నారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు, రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ పనులు చేపట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, అమర్, నరసింహారెడ్డి, బద్రి, వెంకటేష్, శివ, రాఘవయ్య, డాక్టర్ సుబ్బారెడ్డి, మాజీ గండి దేవస్థానం చైర్మన్ రమణ పాల్గొన్నారు.



దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

రైతులపై వేధింపులు ఆపకపోతే ఆందోళన



సమావేశమైన అఖిలపక్ష రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - మైదుకూరు

జిల్లాలో రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారుల వేధింపుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తత్ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వెంటనే ఆపాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మైదుకూరులో రైతు సేవా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి గుర్రప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి రైతు సేవా సమితి అధ్యక్షులు ఏవి రమణ తదితరులు హాజరై మాట్లాడారు. రైతు సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమానికి జిల్లాలో రాజకీయాలకతీతంగా సంఘీభావం ప్రకటించాలని కోరారు. గ్రామాల్లో అధికార, ప్రతిపక్ష నాయకులకు వారి అవసరాలకు అనుగుణంగా సహకరించకపోతే రెవెన్యూ అధికారుల ద్వారా ప్రధానంగా విఆర్‌ఒలతో రైతులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు రైతులను జలగల్లా పీడిస్తున్నారని ప్రతి ఫైలుకు రేటు నిర్ణయించారని, లంచం అనేది హక్కుగా మారిందని తెలిపారు. ఇటీవల ఖాజీపేట మండలంలో తుడమలదిన్నె గ్రామంలో రైతు సమస్య మూడేళ్లుగా పరిష్కరించడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించిన కారణంగానే ఒక నిండు రైతు ప్రాణం బలిగొన్నారని తెలిపారు. ఒకపక్క వ్యవసాయం గిట్టుబాటు కాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని మరోపక్క రైతులకు సంబంధించిన భూ సమస్యలు జలగల్లా పట్టిపీడిస్తున్నాయని వాటిని పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. పంట పెట్టుబడి పెరిగిన తర్వాత ఆ కాల వర్షాల వల్ల,పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే రైతుకు అండగా ఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ కోశానా కూడా రైతును ఆదుకోవడం లేదని వాపోయారు. సమావేశంలో కిసాన్ సభ జిల్లా నాయకులు జి. రమణయ్య, రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహదేవుడు , చెక్ పోస్ట్ శ్రీనివాసులు, రాజా, మాధవ రెడ్డి, గోశెట్టి రాఘవేంద్ర, రామ్మోహన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

లింగాలదిన్నె వంకకు మోక్షమెన్నడో..!

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల పరిధిలోకి వచ్చే గొల్లపల్లె-లింగాలదిన్నె గ్రామాల మధ్య ఉన్న వంకకు మోక్షమెన్నడని ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. వంకపై వంతెన లేకపోవడంతో చాలా అధ్వానంగా ఉంది. లింగాలదిన్నె వద్ద గోడేరు వంక ఉంది. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బండరాళ్ల చప్పట మాత్రమే ఇప్పటికీ ఉంది. మైదుకూరు మున్సిపాలిటీ ఏర్పడి 9ఏళ్లు కావస్తున్నా నేటికీ ఈ వంకపై హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు కాలేదు. వంతెన లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు ఆయా గ్రామాల ప్రజలు నానా అవస్థలుపడుతున్నారు. వర్షాకాలంలో మైదుకూరు రావాలంటే వనిపెంట మీదుగా రావలసిన పరిస్థితి. సాధారణ రోజుల్లో కూడా వంకలో కొద్దిపాటి నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2014లో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన తర్వాత కూడా ఈ బ్రిడ్జికి మోక్షం కలగలేదు. ఈ రహదారి వెంబడి వెంకటాపురం, గొల్లపల్లె, లింగాలదిన్నె, కోనాయిపల్లి, ఉత్సలవరం గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఈ రెండు వార్డులకు సంబంధించి ప్రధాన సమస్య అయిన హై లెవెల్ బ్రిడ్జి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపాలిటీ ఏర్పడక మునుపు ఆయా గ్రామాలు పంచాయతీలుగా కొనసాగేవి. ఆ రోజులలో కూడా ఈ వంకలపై హైలెవెల్ బ్రిడ్జికి ఎవరూ సహకరించలేదు. అంతేకాకుండా చిన్న గ్రామ పంచాయతీలు కావడంతో సాధారణ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం లేకుండా పోయింది. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ప్రత్యేక నిధులతో హై లెవెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తారని ప్రజలు భావించారు. అయితే ప్రజల అవసరాలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. పంచాయతీగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే దర్శనమిస్తోంది. ఇప్పటికైనా లింగలదిన్నె రహదారికి ఇబ్బందికరంగా ఉన్న వంకపై హై లెవెల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



వంకలో దర్శనమిస్తున్న ఎప్పుడో వేసిన చప్పట



సన్మానం అందుకుంటున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యే 'రాచమల్లు'కు ఘన సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఇటీవల పెద్దశెట్టిపల్లెకు చెందిన వాలంటీర్ షేక్ మెహరాజ్ భర్త దస్తగిరి (గృహసారధి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. వారి కుటుంబ అవసరాలకు రూ.2లక్షలు, బాలిక వివాహ సమయానికి రూ.10 లక్షల విలువ చేసే బాండు, పూజ ఇంటర్నేషనల్ స్కూల్లో ముగ్గురు పిల్లలకు 10వ తరగతి వరకు మొత్తం ఫీజు రూ.10 లక్షలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అందజేశారు. ఇందుకు కృతజ్ఞతగా మెహరాజ్ ఆదివారం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. పెద్దశెట్టిపల్లె వైసిపి నాయ కుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరె డ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, పెద్దశెట్టిపల్లె నాయకులు దస్తగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీరం విద్యాసంస్థల అధినేతను వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని పిడిఎస్‌ఒ రాయలసీమ కన్వీనర్ ఓబులేసు డిమాండ్ చేశారు. స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోహిత్ మృతికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులను, కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డిపై మర్డర్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. అరెస్ట్ చేయడంలో ఎస్‌పి చొరవ చూపాలన్నారు. విద్యాసంస్థల గుర్తింపు శాశ్వతంగా రద్దు చేయాలన్నారు. అక్కడ చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఇష్టమైన పాఠశాల, కాలేజీల్లో చేర్పించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. విద్యార్థి కుంటుంబానికి రూ.50లక్షల ఇవ్వాలన్నారు. ఒకే క్యాంపస్‌లో అనేక విద్యాసంస్థల నిర్వహణకు గుర్తింపు ఇచ్చిన విద్యాశాఖ అధికారులపై వేంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు బయన్న పాల్గొన్నారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలో శనివారం 6 తరగతి చదువుతున్న విద్యార్థి సోహెల్ మృతికి కారణమైన విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డిని, పాఠశాల ప్రిన్సిపల్‌ను వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎఫ్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. మైదుకూరు పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ బీరం విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి, అక్కడ చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఇష్టమైన పాఠశాల, కాలేజీలలో చేర్పించే బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులు తీసుకోవాలన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఒకే క్యాంపస్‌లో అనేక విద్యాసంస్థలకు ఎలా అనుమతులు మంజూరు చేస్తారని వారు ప్రశ్నించారు. బీరం శ్రీధర్ రెడ్డి స్కూల్ గుర్తింపును శాశ్వితంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయబడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, నాయకులు కలివేల రాజశేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పులివెందుల టౌన్ : విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వైసిపి విద్యా విభాగం నాయకుడు రామ లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో సోహిత్ మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారించాలన్నారు. పాఠశాలను శాశ్వతంగా సీజ్ చేయాలని, విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు పవన్‌రెడ్డి, జగన్, రఫీ, చంద్, రామేశ్వర్, రవి పాల్గొన్నారు.



అలంకరణలో బాబా ఆలయం

గురుపౌర్ణమికి బాబా మందిరాలు ముస్తాబు

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలో ఉన్న బాబా మందిరాలు ముస్తాబయ్యాయి. ప్రతి సంవత్సరం పార్నపల్లి రోడ్డులో ఉన్న షిరిడి సాయిబాబా మందిరం వద్ద పెద్ద ఎత్తున ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కూడా దాదాపు 3000 మందికి అన్నదానం చేయనున్నారు. ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని నిర్వాహకులు శ్రీరామ్ తెలిపారు. ఉదయం 5 నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మురళి అన్నారు. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాలన్నీ అలంకరించారు.

నేడు పల్లవోలులో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి - చాపాడు

మండలలోని పల్లవోలు గ్రామంలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

పలు కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలో ఆదివారం సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు వైసిపిలో చేరాయి. పెద్దదుద్యాలకు చెందిన నాయకులు శివచంద్రారెడ్డి, వరకుమార్‌రెడ్డి, సుధాకర్, నీలకంఠారెడ్డి, భూపాల్, రామచంద్రారెడ్డి, మధు, శ్రీను, రమేష్, భాను, అమర్,శేఖర్, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, వాసు, రెడ్డి, సుబ్బారాయుడు, సురేష్, మధు, చంద్ర, ప్రతాప్, సురేష్, లక్ష్మీపతి, వర్ధప్రతాప్‌రెడ్డితోపాటు పలు కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సుమంత్ యాదవ్, నాయకులు మణికంఠారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన గ్రామస్తులు